కర్నూలు । నంద్యాల
వార్త
22 మే, 2024 బుధవారం పేజీలు 4

# ప్రశాంత వాతావరణంలో కౌంటింగ్ ఏర్పాట్లకు..చర్యలు

**- జిల్లా కలెక్టరుజిల్లా ఎన్నికల అధికారి డా.జి.సృజన**



**కర్నూలు, మే 21, ప్రభాతవార్త:** ప్రశాంతవాతావరణంలో కౌంటింగ్ జరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టరు, జిల్లా ఎన్నికల అధికారి డా.జి. సృజన సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక రాయలసీమ యూనివర్సిటిలో కంట్రోల్ రూం, స్ట్రాంగ్ రూంలలో లైవ్ ఫీడ్‌ను పరిశీలించిన అనంతరం ఈవిఎం స్ట్రాంగ్‌రూం కౌంటింగ్ ఏర్పాట్లను జిల్లా కలెక్టరు పరిశీలించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టరు ముందుగా ఇంజనీరింగ్ బ్లాక్ లైవ్ సైన్సెస్ విభాగంలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూంలను పరిశీలించి సంబంధిత రిజిష్టర్‌లలో సంతకాలు చేశారు. అనంతరం పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు గదులు స్ట్రాంగ్ రూం దగ్గరగా ఉండకుండా ఏవరు స్ట్రాంగ్‌రూం వైపు వెళ్లకుండా తాత్కాలిక డోర్స్ ఏర్పాటు చేయాలని ఆర్అండ్‌బి ఎస్ఈని కలెక్టరు ఆదేశించారు. అదేవిధంగా ప్రతి నియోజకవర్గానికి సంబంధించి కౌంటింగ్ రోజు వచ్చే రాజకీయ పార్టీల ఏజెంట్లను గుర్తింపును వెరిఫై చేసుకొని కౌంటింగ్ సెంటర్లకు పంపేవిధంగా ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. అంతేకాకుండా రాజకీయ పార్టీల ఏజెంట్లు సిబ్బందికి వేర్వేరుగా గ్యాంగ్‌వే తరహాలో ఎంట్రెన్స్ ఏర్పాటు చేయాలన్నారు. ఫుడ్ కౌంటర్లు కూడ కౌంటింగ్ ఏజెంట్లకు, అధికారులకు వేర్వేరుగా ఏర్పాటు చేయడం జరుగుతుందని దాని ద్వారా సదరు సిబ్బంది భోజనం పూర్తిచేసుకొని తిరిగి వారికి కేటాయించిన నియోజక వర్గాలకు వెళ్లి చేరుకునే విధంగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా ఎస్పీ కృష్ణకాంత్, పాణ్యం రిటర్నింగ్ అధికారి నారపురెడ్డి మౌర్య, కర్నూలు రిటర్నింగ్ అధికారి భార్గవ్ తేజ, డిఆర్వో మధుసూధన్‌రావు, ఆర్అండ్‌బి ఎస్ఈ నాగరాజు, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# ఏరువాకకు సిద్ధమైన.. రైతులు..!



: గత ఏడాది కష్టాలు.. ఈఏడాది అయిన తీరేనా
: ముందస్తు పంటల సాగుకు సమాయత్తం అవుతున్నరైతన్నలు

**నంద్యాల, మే 21, ప్రభాతవార్తప్రతినిధి :** నైరుతిపవనాలు అనుకూలించడం బంగాళాఖాతం అల ్పపీడన ప్రబావంతో జిల్లా వ్యాప్తంగా వర్షాలు పడగా భూమి పులకరించడంతో రైతులు ఎరువాకకు సిద్ధం అంటు సమాయత్తము అవతున్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నాల్గు ఐదు రోజుల నుండి వర్షాలు కురుస్తున్నాయి.ముఖ్యంగా నైరుతి పవనాలు అనుకూలించడము,దీనికి తోడు అల్పపీడన ప్రబావంతో వర్షాలు కురుస్తున్నాయి. అయితే ఈ ఏడాది వర్షాలు పుస్కలంగా కురుస్తాయడముతో రైతులు ఎరువాకకు సిద్ధము అవుతున్నారు. నాగలి పట్టి పొలాన్ని దుక్కిదున్ని సాగుకు సమాయత్తము చేస్తున్నారు. గత ఏడాది వర్షాలు అనుకూలించక పోవడంతో రైతులు కరువు కోరల్లో చిక్కుకున్నారు. సహాయం చేస్తామన్నా ప్రభుత్వాలు చిల్లి గవ్వ విదిల్చకపోవడంతో రైతులు దిగాలు చెందారు.గత ఏడాది అరకొరగా సాగు చేసి పంట వేసిన రైతులకు మిగిలింది శూన్యం. దాదాపు 70శాతం మంది రైతులు తమ పొలాల్లో విత్తనాలు విత్తలేదు. విత్తిన రైతలన్నకు బారీగా నష్టం వాటిల్లింది.పేరుకు మాత్రమే కరువు మండలాలుగా ప్రభుత్వం చిల్లిగవ్వ అర్థిక సహాయం చేయ్యలేదు. చివరికు ఎన్నికల సమయంలో రుణ మాఫీ అనే అంశం మ్యాన్‌ఫెస్టోలో ఉంటుందని అందరూ ఊహించారు. కాని ఏ పార్టి దానికి ఎక్కడా ప్రస్తావించక పోవడముతో రైతులు దిగాలు చెందారు.భూమిని నమ్ముకున్న అన్నదాతలకు భూమాత ఎప్పుడు అన్యాయం చేయ్యదనే విశ్వాసముతో రైతులు ఈఏడాది కూడా కొండంత అశాతో వ్యవసాయమనే జూదము సాగు చేయడానికి సిద్ధ పడ్డారు. జిల్లా వ్యాప్తంగా ఖరీప్ పంటలు సాగు రైతులు సిద్ధపడ్డారు. వీరికి ప్రభుత్వం రైతు భరోసా కేంద్రాల్లో వారికి కావల్సిన విత్తనాలను సిద్ధంగా ఉంచింది.నంద్యాల కర్నూలు ఉమ్మడి జిల్లాల్లో ఖరీప్‌లో పత్తి, వేరుశనగ, ముంగారీ పత్తి, కంది లాంటి పంటలను రైతులు సాగు చేస్తారు.అలాంటి విత్తనాలు ప్రభుత్వం సిద్ధంగా ఉంచింది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అదోని పత్తికొండ, డోన్, అలూరు,మంత్రాలయం, కోడుమూరు, నందికోట్కూరు. పాణ్యం, అత్మకూరు, కర్నూలు.అళ్లగడ్డ, బనగానపల్లె ఏరియాలో కొంతబాగము ఖరీప్‌లో ఈ పంటలను రైతులు ముందస్తుగా సాగు చేస్తారు.



# అంతా.. మా ఇష్టం..!

- ప్రభుత్వ భూముల కబ్జా..!
- ఏ అధికారి వచ్చినా.. చోటా నాయకుడి మాట వినాల్సిందే..?
- లేకపోతే బదిలీ ఖాయం..!
- రియల్ వ్యాపారుల నుంచి భారీగా వసూళ్లు
- ఖాళీ స్థలాలు, ప్రభుత్వ భూములే టార్గెట్
- కబ్జా రాయుళ్లపై చర్యలు ఏవి..?





**ఎమ్మిగనూరు క్రైం ప్రభాతవార్త:**

"ఎమ్మిగనూరు మునిసిపాలిటీ కార్యాలయం అవినీతి, అక్రమాలకు ఆలవాలంగా మారిందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అక్కడ పనిచేసే కొందరు సిబ్బంది అధికార పార్టీ చోటా నాయకుడితో కుమ్మక్కై ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నట్లు సమాచారం. తమ పై అధికారి ఆదేశాలను పాటించకుండా అధికార పార్టీ చోటా నేత ఆజ్ఞలను శిరసావహిస్తున్నారు. చోటా నేతతో కలసి దందాలు చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ప్రభుత్వ వివాదాస్పద భూముల వివరాలను సదరు చోటా నేతకు చేరవేస్తూ అక్రమాలకు అండగా నిలుస్తున్నట్లు సమాచారం. రియల్ ఎస్టేట్ వ్యాపారులను బెదిరించి భారీగా డబ్బులు వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఇక్కడ పని చేసే పై స్థాయి అధికారి సైతం ఈ చోటా నేత మాట వినాల్సిందే.. లేకపోతే బదిలీ వేటు పడుతుంది..ఎందుకంటే గత కొన్ని నెలల క్రితం బదిలీపై వెళ్లిన పై స్థాయి అధికారి ఈ చోటా నేత జకాత్ సంబంధించి లక్షల్లో బకాయి ఉన్నప్పటికి అందుకు పై స్థాయి అధికారి బకాయి చెల్లించాలని నోటీసులు ఇవ్వడంతో ఈ చోటా నేత ఆ అధికారిపై కక్ష కట్టి ఇక్కడ నుంచి బదిలీ చేయించి తన హవాను కొనసాగించాడు. దీంతో తనకు అనుకూలమైన అధికారిని కేటాయించుకొని భూ కబ్జాలు, ఉద్యోగాల పేరిట వసూళ్ల దందాలు మొదలు పెట్టిన వ్యవహారాలు ఒక్కొక్కటిగా వెలుగు చూస్తున్నాయి. దీంతో జిల్లా అధికారులకు సైతం ఫిర్యాదులు అందుతున్నాయి. దీంతో కార్యాలయంలో ప్రక్షాళనకు సిద్ధమైనట్లు సమాచారం."

**- అంతా మా ఇష్టం..!**
తస్మాత్ జాగ్రత్త ఎమ్మిగనూరు మండల కేంద్రంలో ఖాళీ భూమి కనిపిస్తే చాలు కబ్జా రాయుళ్లు తమ చేతిల్లోకి లాగేసుకుంటున్నారు. వాటికి దొంగ పత్రాలు సృష్టించి, రిజిస్ట్రేషన్‌లను సైతం యాజమానులకు తెలియకుండా చేసేంత స్థాయికి ఎదిగిపోయారు. ఇదేంటని అసలు యాజమాని వచ్చి ప్రశ్నిస్తే దబాయించడం, బెదిరించడం అప్పటికి వినకపోతే వారిపై తప్పుడు కేసులు పెట్టడం వంటి కుట్రలకు, కుతంత్రాలకు పాల్పడుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. దీంతో స్థల యాజమానులు ఏమి చేయాలో, ఎవరికి చెప్పుకోవాలో తెలియక లబోదిబోమంటున్నారు. దీనిపై ఉన్నత అధికారులు సమగ్ర విచారణ జరిపి కబ్జా రాయుళ్ల భరతం పట్టాలని ఆశతో అధికారుల చుట్టూ ఎన్నిసార్లు తిరిగినా ఫలితం మాత్రం శూన్యం అంటున్నారు భూ యాజమాన్యులు. ఎమ్మిగనూరు మండల కేంద్రంలో నిత్యం ఎక్కడెక్కడ భూములున్నాయి.. ఖాళీ స్థలాలెక్కడున్నాయో ఉదయం లేచింది మొదలు ఊరంతా చక్కర్లు కొడుతూ చూడటం, ఈ భూమి ఎవరిది అంటూ ఆరా తీయడం, యాజమానిని పిలిచి భూమి అమ్ముతాడో, లేదో అడగటం, వినకపోతే రిజిస్ట్రేషన్ అధికారులతో కుమ్మకై అధికారులే విస్మయపోయేలా దొంగ డాక్యుమెంట్లను సృష్టించడం, చివరికి కంచెలని పాతేయడం వారికి రోజువారీ కార్యక్రమంలో భాగమై పోయిందని భాదితులు వాపోతున్నారు.

• వివరాలు 2లో

# సెలవుల్లోను మా కష్టాలు.. ఎన్నో.. ఎన్నెన్నో..!?

**- ఉపాధ్యాయులు.. ప్రధానోపాధ్యాయుల ఆవేదన**

రాష్ట్రమంతా ఎన్నికల ఫలితాల కోసం ఎంతో ఉత్కంఠగా ఎదురుచుస్తున్న కోట్లాది మంది ప్రజల్లో ఒకపక్క అయితే రాష్ట్ర ఉన్నత విద్యా అధికారి సెలవుల్లో సైతం పాఠశాలలు తనిఖీ చేయడం ఉపాధ్యాయులను, ప్రధానోపాధ్యాయులను వేధించడమే పనిగా పెట్టుకున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. రాష్ట్ర విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ప్రవీణ్ ప్రకాష్ రాష్ట్రంలోని పలు జిల్లాల్లో పర్యటించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారు. జూన్ 12న రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలలు ప్రారంభించనున్నారు. ఇంకా 22 రోజులు సెలవు దినాలు ఉన్నప్పటికి హెచ్ఎంలకు వివిధ అంశాలపై విస్తృత అవగాహన చేసుకోవాలని ఉత్తర్వులు జారీచేశారు. ఇందులో 2024-25 సంవత్సరానికి జిల్లాకు వచ్చిన పాఠ్యపుస్తకాల వివరాలను నమోదు చేసుకోవాలని అయా జిల్లాల విద్యాశాఖాధికారులకు, ఉప విద్యాశాఖాధికారులకు, మండల విద్యాశాఖాధికారులకు అదేశించారు.




**నంద్యాల విద్య, మే 21, ప్రభాతవార్త:** గత సంవత్సరం మిగిలిపోయిన పాఠ్యపుస్తకాల స్టాక్ వివరాలతో పాటు గత ఏడాది మిగిలిన జగనన్న విద్యాకానుక వస్తువుల వివరాలు, హైస్కూల్స్‌లో, జూనియర్ కళాశాలల్లో నాడు నేడు కార్యక్రమ పురోగతి ఫేస్-1, ఫేస్-2 పాఠశాలల్లో, కళాశాలల్లో ఐఎఫ్‌పి ప్యానల్ పనితీరు, 10వ తరగతి, 12వ తరగతుల విద్యార్థుల రెమిడియల్ బోధన విధానం, విద్యార్థులు డౌన్ లోడ్ చేసుకున్న ఈ పాఠ్యపుస్తకాల వివరాలు 5 నుంచి 11 తరగతుల వరకు ఎంపిక చేసుకున్న పాఠశాల విద్యార్థుల యొక్క మ్యాపింగ్ విధానంతో పాటు పదవతరగతి ఫలితాల్లో ప్రైవేట్ పాఠశాలలకు, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల తేడాను మార్చాలని సూచించారు. ఇతర ఆమెరికా, అస్ట్రేలియా దేశాల్లో పరిశీలిస్తే విద్యావ్యవస్థ ప్రైవేట్ పాఠశాలల కంటే ప్రభుత్వ పాఠశాలల్లో ఫలితాలు బాగున్నాయని అక్కడ టీచర్లు పేరెంట్ ఇంటికి వెళ్లి వారితో సంబాషించి వారి యొక్క సమస్యను తెలుసుకొని ప్రగతికి బాటలు వేస్తున్నారని మన రాష్ట్రంలో ఈవిధమైన కంఫర్ట్‌జోన్‌కు తల్లి దండ్రులను తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతిఒక్క టీచర్, ప్రతి యొక్క విద్యార్థి ఇంటికి ఏడాదికి రెండు సార్లు ఇంటికి వెళ్లాలి. పాఠశాలలు తెరిచిన తరువాత ఒకసారి, జనవరి నెలలో మరోసారి విద్యార్థి ఇంటికి వెళ్లి వారి తల్లిదండ్రులతో విద్యార్థులతో చదువుపట్ల అసక్తిని పెంచే విధంగా విద్యార్థుల భవిష్యత్తులో వెలుగులు నింపే విధంగా వారిని మోటివెట్ చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ అంశాలను నాకు వాట్సాప్ చేయాల్సిన అవసరం ఉందని ప్రిన్సిపల్ సెక్రెటరీ అదేశించారు.

# కౌంటింగ్ కేంద్రాల వద్ద శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవు

**- అన్ని పోలీస్‌స్టేషన్ల పరిధిల్లో కార్డన్ సెర్చ్**
**- 24 ఇన్‌టు 7 స్ట్రాంగ్ రూంల వద్ద మూడంచల భద్రత**



**నంద్యాల క్రైం, మే 21, ప్రభాతవార్త:** పార్లమెంటు, అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి ఆర్జీఎం, శాంతిరాం ఫార్మసీ కళాశాలల్లో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూంల వద్ద భద్రత చర్యలు అత్యంత పకడ్బందిగా ఏర్పాటు చేశామని జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ మూడంచల కేంద్ర పోలీస్ బలగాల గార్డులు, జిల్లా ఆర్మీ పోలీస్‌గార్డులు, సివిల్ పోలీసులు బందోబస్తు కౌంటింగ్ వరకు అనునిత్యం అప్రమత్తంగా ఉంటూ గట్టి బందోబస్తు నిర్వహిస్తున్నామన్నారు. నిరంతరం సిసి కెమెరాల పర్యవేక్షించేలా పోలీసుల పహరా ఉంటుందని డిఎస్పీస్థాయి అధికారి 24 గంటల పాటు భద్రతను పర్యవేక్షిస్తున్నారన్నారు. నంద్యాల జిల్లాలోని అన్ని పోలీస్‌స్టేషన్ల పరిధిలో కార్డన్ సెర్చ్ అపరేషన్‌లు మరియు సమసాత్మక గ్రామాల్లో అన్ని రాజకీయ పార్టీ నాయకులతో జూన్ 4, జరగనున్న కౌంటింగ్ దృష్టిలో వుంచుకొని జిల్లాలో ఎలాంటి అల్లర్లు జరగకుండా సంబంధిత పోలీస్ అధికారులు స్టేషన్ పరిధిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి గ్రామ పెద్దలు, ప్రజలతో మమేకమయి గ్రామాల్లో అందరు వివాదాలకు దూరంగా ఉండాలని హెచ్చరించారు. శాంతియుతంగా మెలగాలని జిల్లా మొత్తం పోలీస్‌యాక్ట్ అమలులో ఉంటుందన్నారు. ఈవిఎంలు ఉంచిన స్ట్రాంగ్ రూం పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ అమలులో ఉంటుందని తెలిపారు. కౌంటింగ్ రోజు అనగా జూన్ 4న కౌంటింగ్ కేంద్రాలకు ఎన్నికల్లో పోటీచేసిన అభ్యర్థులు మినహా ఏవరు అనవసరంగా కౌంటింగ్ కేంద్రాల పరిసర ప్రాంతాలకు రావద్దని హెచ్చరించారు. ఎన్నికల్లో గెలిచిన అభ్యర్థులు వారికి సంబంధించి వ్యక్తులు ఎలాంటి విజయోత్సవ ర్యాలీలు చేయరాదని, కాకర్స్ కాల్చుట వంటి వాటికి అనుమతి లేదని తెలిపారు. రౌడీషిటర్లు, నేరచరిత్ర గల వ్యక్తులపై ముందస్తు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. గ్రామాల్లో వివాదాలకు దూరంగా శాంతియుతంగా మెలగాలని సూచించారు.

# హంద్రీ పరివాహక గ్రామాల్లో తాగునీటి కష్టాలు..!

- తాగునీటి సమస్యను పరిష్కరించాలని కలెక్టర్‌ను కోరిన ప్రజలు
- అక్రమంగా ఇసుక తరలించడం వల్లనే అడుగంటి భూగర్భ జలాలు







**గోనెగండ్ల మే 21 ప్రభాతవార్త** హంద్రీనది పరవాహక గ్రామాలలో గతకొంత కాలంగా తాగునీటి కష్టాలు మొదలయ్యాయి. హంద్రీనదిలో నీరు లేక ముళ్ల పొదలతో నిండిపోయింది. దీనికి తోడు అక్రమంగా కొందరు తమ స్వార్థం కోసం ఇసుకను తరలిస్తుండటంతో భూగర్భ జలాలు అడుగంటి పోయాయి. దీంతో హంద్రీ పరిసర గ్రామాలైన హెచ్ కైరవాడి, పుట్టపాశం, వేముగోడు, అగ్రహరం,బైలుప్పల,తిప్పనూరు,లింగందిన్నె,వీరవపల్లి,బోదెపాడులో తాగునీరు ఇబ్బందులు మొదలయ్యాయి.అగ్రహరంలో తాగునీటి సమస్య తీవ్రం కావడంతో ఏకంగా ప్రజలే తాగునీరు పైప్‌లైన్ ను పగలగొట్టగా ఆగ్రామ సర్పంచ్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.హంద్రీ గ్రామాలకు తాగునీరు అందించేందుకు గాను అధికారులు హంద్రీనదిలో బోర్లు వేశారు.అయితే భూగర్భ జలాలు అడుగంటి పోవడంతో బోర్ల మోటర్లకు నీరు అందడంలేదు.దీంతో గ్రామాలకు సకాలంలో నీటి సరఫరా నిలిచిపోతుంది.కొన్ని గ్రామాలలో హంద్రీనదిలో వేసిన బోరు నీటిని పట్టిపట్టి విడుస్తుండటంతో రెండు మూడు రోజులకు ఒక సారి నీటిని విడుదల చేస్తున్నారు.దీంతో గ్రామస్థులు గ్రామ శివార్లలోని బోరు,బావులు నుంచి ద్విచక్రవాహనాపై నీటిని తీసుకువస్తున్నారు.ఇక హెచ్ కైరవాడి గ్రామంలో కురువ పేట,జంబానవీధి,బీసీ కాలనీలలో తీవ్రనీటి సమస్య తలెత్తింది. గ్రామానికి చెందిన గ్రామస్థులు గ్రామంలో,హంద్రీ గ్రామాలలో నెలకొన్న తాగునీటి సమస్యను పరిష్కరించమని కలెక్టర్ సృజనకు గతంలో వినతి పత్రం అందజేశారు.తగు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చినట్లు గ్రామస్థులు తెలుపుతున్నారు.అయితే కొందరు అక్రమార్కులు రాత్రిపగలు అనే తేడా లేకుండా ఇసుకను అక్రమంగా హంద్రీ నది నుంచి తరలిస్తున్నారు. దీంతో హంద్రీ పరివాహక గ్రామాల్లో భూగర్భ జలాలు అడుగంటి పోయాయని హంద్రీ గ్రామాల ప్రజలు వాపోతున్నారు.ఇసుకను అక్రమంగా తరలిస్తున్నప్పటికి సంబందిత శాఖ అధికారులు తగు చర్యలు తీసుకోవడం లేదని విమర్శలు ఉన్నాయి.హంద్రీనదికి గాజులదిన్నె ప్రాజెక్టు నీరు విడుదల చేస్తే భూగర్భజలాలు పెరిగి తాగునీటి బోర్లు కు నీరు అందుతుందని, దీంతో కొంత నీటి సమస్య తీరుతుందని ఆయా గ్రామాల ప్రజలు తెలుపుతున్నారు.

# ప్రధాన రహదారిలో చోరీ...

**- సిసి కెమెరాల పక్కకు తిప్పి తాళాలు పగలగొట్టిన అగంతకులు**
**- రాత్రి వేళ పోలీస్ గస్తీ శూన్యం**



**నంద్యాల, మే 21, ప్రభాతవార్త ప్రతినిధి:** నంద్యాల జిల్లా కేంద్రం అయినప్పటి నుంచి దొంగతనాలు, దోపీడిలు, మర్డర్లు, భూ కబ్జాలు అధికం అవుతున్నాయి ప్రజలు ఆరోపిస్తున్నారు. పట్టణంలోని బాలాజీ కాంప్లెక్స్‌లోని ప్రధాన రహదారిలో దొంగతనం జరగడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. లావన్య ఏజేన్సీ దుకాణంలో గుర్తుతెలియని వ్యక్తులు తాళాలు పగలగొట్టారు. సిసి కెమెరాలను పక్కకు తిప్పారు. దుకాణంలో ఉన్న నగదును మరికొన్ని వస్తువులను తీసుకొని వెళ్లిపోయారు. దుకాణాలన్ని దాదాపు రాత్రి 10 గంటలకు మూసివేస్తారు. రాత్రి సెకండ్‌షో సినిమా వరకు ప్రజలు తిరుగుతారు. రాత్రి 1 గంట నుంచి 4 గంటల మధ్య దొంగతనాలు జరుగుతున్నాయని ప్రజలు భావిస్తున్నారు. కేవలం 4 గంటలు పోలీస్ గస్తీ సరిగా లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. గతంలో పనిచేసిన ఎస్పీలు, డిఎస్పీలు దొంగతనాలు నివారించడానికి వేగం అనే కాన్సెప్ట్ పెట్టారు. దాంతో అప్పట్లో దొంగతనాలు పోలీసులు, ప్రజల సమన్వయంతో నేరాలు అరికట్టెవారు. పోలీస్‌శాఖ దొంగతనాలపై ప్రత్యేక దృష్టిపెట్టి తగిన చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

# భక్తిశ్రద్ధలతో శ్రీ లక్ష్మిచెన్నకేశవస్వామి కళ్యాణం కమనీయం..!



**మిడుతూరు, మే21, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన మిడుతూరులో వెలిసిన చారిత్రాత్మక దేవాలయంలో మంగళవారం ఉదయం శ్రీలక్ష్మి చెన్నకేశవస్వామి, శ్రీదేవి, భూదేవి సమేత కళ్యాణ మహోత్సవం భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా జరిగింది. ఉదయం ఆలయ ఆవరణలో స్వామి అమ్మవార్లను కళ్యాణ వేదికపై ఆసీనులు కాగా పురోహితులు వేద మంత్ర మంత్రోత్సవాల మధ్య బాజా భజంత్రీలతో కళ్యాణ కొనసాగగా, భక్తులు భక్తిశ్రద్ధలతో కనులారా వీక్షించి తన్మయులయ్యారు. అనంతరం భక్తులు స్వామి అమ్మవార్ల ఆశీర్వాదం పొందగా తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఈఓ వెంకటరమణ, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## ఫెయిన్ విద్యార్థులందరూ సప్లిమెంటరీ పరీక్షలకు హాజరు కావొచ్చు - ఎంఈఓ మేరీసునీత



**గడివేముల, మే 21, ప్రభాతవార్త;** పదో తరగతి ఫెయిలైన విద్యార్థులందరూ సప్లిమెంటరీ పరీక్షకు హాజరు కావొచ్చని ఎంఈఓ మేరీసునీత అన్నారు. ఈ మేరకు మంగళవారం ఆమె స్థానిక కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడారు. ఈనెల 24వ తేదీ నుంచి జరగబోయే పదో తరగతి అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షకు మార్చి-2024లో పరీక్ష ఫీజు చెల్లించి, ఫెయిలైన మరియు పరీక్షకు హాజరుకాని విద్యార్థులందరూ పరీక్ష ఫీజు చెల్లించకపోయినా, ఈ సప్లిమెంటరీ పరీక్షకు హాజరయ్యేందుకు అర్హులని తెలిపారు. సంబంధిత విద్యార్థులు హాల్‌టికెట్లను అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పరీక్షకు హాజరై ఉత్తీర్ణులవ్వాలని సూచించారు. అలాగే వచ్చే విద్యా సంవత్సరం నుంచి 10వ తరగతి పాఠ్య పుస్తకాల యొక్క సిలబస్ మారుతుందని చెప్పారు.

## ఆకాశాన్ని అంటుతున్న గ్రాసం ధరలు

- ట్రాక్టర్ గ్రాసం రూ.18వేలు



**గోనెగండ్ల మే 21 ప్రభాతవార్త :** ఈ ఏడాది గ్రాసం ధర చుక్కలు చూపుతుంది.ఆదోని డివిజన్ లో గ్రాసం వచ్చే పంటలు ఎక్కువగా సాగు చేయక పోవడం వల్ల ఈ పరస్థితి ఏర్పడింది.గోనెగండ్ల,నందవరం,మంత్రాలయం,ఎమ్మిగనూరు,పెద్దకడుబూరు,మండలాల్లో ఎక్కువగా ఈ ఏడాది పత్తి,మిరప పంటలు సాగు చేశారు.దీంతో గ్రాసం కొరత ఏర్పడింది.చాలమంది రైతులు గ్రాసం నీటి కొరత కరణంగా పశువులను కబేళాలకు తరలిస్తున్నారు.ఈ ఏడాది వరి, వేరుశనగ పంటలను రైతులు ఎక్కువగా సాగుచేయక పోవడంతో వాటి ధర విపరీతంగా పెరిగింది. ట్రాక్టర్ గ్రాసం రూ.15వేల నుంచి రూ.18వేలు వరకు పలుకుతుంది. గోనెగండ్ల మండలంలోని ఆవులు,ఎద్దులు 15,530,బర్రెలు 4,603,గొర్రెలు,45,257,మేకలు 540,కోళ్ల బాతులు 30,665లు ఉన్నాయి.గ్రాసం కొరత కారణంగా బళ్లారి,ప్రాంతాల నుంచి పశువుల యజమానులు గ్రాసంను దిగుబడి చేసుకుంటున్నారు.అలాగే వరి,వేరుశనగ పంట ఎక్కువగా సాగు చేసిన చోట నుంచి గ్రాసం దిగుబడి చేసుకునేందుకు పశుయజమానులు సిద్దమయ్యారు.

## సమ్మర్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలి - జిల్లా గ్రంథాలయశాఖ కార్యదర్శి ప్రకాష్




**గడివేముల, మే21, ప్రభాతవార్త;** గడివేములలోని గ్రంథాలయంలో విద్యార్థుల కోసం ప్రత్యేకంగా నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంపును విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గ్రంథాలయ శాఖ కార్యదర్శి ప్రకాష్ అన్నారు. సమ్మర్ క్యాంపులో ప్రతిరోజు విద్యార్థులకు ఉచిత శిక్షణ, కథలు చదవడం, చిత్రలేఖనం, మెడిటేషన్ వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. వాటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనతరం నూతనంగా నిర్మిస్తున్న గ్రంథాలయ భవనాన్ని ఆయన తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయాధికారి వి.వెంకటేశ్వర్‌రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా కామ్రేడ్ కొల్లి నాగేశ్వర్‌రావు 4వ వర్ధంతి




**కర్నూలు మున్సిపల్, మే 21, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ నీటి హక్కుల పరిరక్షణ కొరకు అమరజీవి కామ్రేడ్ కొల్లి నాగేశ్వర్‌రావు 4వ వర్ధంతిని మంగళవారం సిపిఐ జిల్లా కార్యాలయం సిఆర్ భవన్ నందు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో చేతివృత్తుల రాష్ట్రకార్యదర్శి రామాంజనేయులు, సిపిఐ నగర కార్యదర్శి పి రామకృష్ణారెడ్డి, రైతు సంఘం సహాయకార్యదర్శి దంబోళం శ్రీనివాసరావు, రైతు సంఘం జిల్లా సమితి సభ్యులు సురేంద్రయాదవ్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యులు బిసన్న, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి నాగరాజు, మల్లిఖార్జునల అధ్వర్యంలో కా మ్రేడ్ కొల్లి నాగేశ్వర్‌రావు వర్ధింతిని నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ హక్కులు మరియు సాగునీటి పారుదల ప్రాజెక్టుల సాధనపై నిర్విరామంగా కొల్లి నాగేశ్వర్‌రావు కృషిచేశారని కొనియాడారు. నేడు కృష్ణానది జలాల సమస్య సంక్లిష్టంగా మారింది. రాష్ట్ర విభజన తరువాత తెలంగాణ ప్రభుత్వం కృష్ణా జలాల సమస్యపై ట్రిబ్యునల్‌ను నియమించాలని కేంద్రప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చారు. బచావత్ ట్రిబ్యునల్ తీర్పు మేరకు ఆంధ్రప్రదేశ్‌కు ఉన్న హక్కులను పరిరక్షించాల్సిన బాధ్యత రానున్న ప్రభుత్వంపై ఉంది. ఈనేపధ్యంలో ఈనేపధ్యంలో కృష్ణా జలాలు ఆంధ్రప్రదేశ్ హక్కులు చర్చనీయాంశంగా కామ్రేడ్ కొల్లి నాగేశ్వర్‌రావు 4వ వర్ధంతి సభను నిర్వహించడం సముచితమని భావించామన్నారు. ఈకార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, భారత కమ్యూనిస్టు పార్టీ శ్రేణులు, రైతు, ప్రజాసంఘాల ప్రముఖులు, మిత్రులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

## 8 ద్విచక్రవాహనాలు స్వాధీనం



**ఆవుకు, మే 21, ప్రభాతవార్త:** ఆవుకు మండలంలోని రామాపురం గ్రామానికి చెందిన 8 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు ఆవుకు ఎస్ఐ కిరణ్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామాపురం గ్రామంలో కార్డన్ అండ్ సెర్చ్ అపరేషన్ గురించి సరైన రికార్డులు లేని 8 ద్విచక్రవాహనాలు స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా గ్రామస్థులతో సమావేశం నిర్వహించి ఎలాంటి అల్లర్లు, గోడవలకు పాల్పడకూడదని ఏవరైనా శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈకార్యక్రమంలో బనగానపల్లె, రూరల్ సిఐ గంటా సుబ్బారావు, బనగానపల్లె ఎస్ఐ తిరుపాల్, యూపిఎస్ సిబ్బంది పాల్గొన్నట్లు ఆయన తెలిపారు.

## నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు



**చాగలమర్రి,మే21,ప్రభాతవార్త:** రైతులకు నకిలీ విత్తనాలు, నకిలీ పురుగు మందులను విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని మండల వ్యవసాయశాఖ అధికారి రంగనేతాజీ హెచ్చరించారు. మంగళవారం చాగలమర్రి పట్టణంలోని శ్రీ లక్ష్మివెంకటసాయి సీడ్స్, శ్రీ వీరభద్రస్వామి సీడ్స్, ఫెస్టిసైడ్స్ షాపులను ఆయన ఆకస్మిక తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా స్టాక్ రిజిస్టర్లను, వివిధ రికార్డులను పరిశీలించి యజమానులు తప్పకుండా ఎప్పటికప్పుడు స్టాక్ బోర్డుల నందు వివరాలు తెలపాలని ఏవైనా బిల్లులులేని మరియు నకిలీ విత్తనాలు ఉన్నచో చట్టపరమైన చర్యలు చేపడతామన్నారు. రైతులు కొన్న విత్తనాలు, క్రిమిసంహారక మందులకు తప్పనిసరిగా బిల్లులు ఇవ్వాలన్నారు.

## ఘర్షణలకు పాల్పడితే కఠిన చర్యలు



**చాగలమర్రి,మే21,ప్రభాతవార్త:** గ్రామాల్లో చిన్న చిన్న విషయాలకు ఘర్షణలకు దిగితే కఠిన చర్యలు తప్పవని ఆళ్లగడ్డ రూరల్ సీఐ హనుమంతు నాయక్ హెచ్చరించారు. మంగళవారం మండలంలోని గొడిగనూరు గ్రామంలో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పోలీస్ బలగాలతో కార్డన్ సర్చ్ నిర్వహించి గ్రామంలో కవాతు చేపట్టారు. అనంతరం గ్రామస్థులతో మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికల ఫలితాలు త్వరలో వెలువడుతున్న సందర్భంగా ఎటువంటి అల్లర్లు చెలరేగడకుండా ప్రశాంత వాతావరణంలో కౌంటింగ్ జరిగే విధంగా పటిష్ఠ చర్యలు తీసుకోవడం జరిగిందని అనవసరంగా ఎవరు కౌంటింగ్ కేంద్రాల వద్దకు వెళ్లవద్దని అక్కడ 144 సెక్షన్ అమలులో ఉంటుందని అలాగే ఎన్నికల కోడ్ ఉన్నందున 30 పోలీస్‌యాక్ట్ అమలులో ఉందన్నారు. గ్రామస్థులు ఎటువంటి అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడకూడదని హెచ్చరించారు. ఎవరైనా కొత్త వ్యక్తులు సంచరిస్తే వెంటనే పోలీస్‌లకు సమాచారం అందించాలని తెలిపారు. అనంతరం వాహనాల తనిఖీ చేపట్టి సరైన ధృవపత్రాలులేని 11 ద్విచక్రవాహనాలు సీజ్‌చేసి స్థానిక పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో శిరువెళ్ల సీఐ చంద్ర బాబు, ఎస్ఐలు రమణయ్య, నరసింహులు, నిరంజన్‌రెడ్డి, ఏఎస్ఐ నబీ, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## పదవ తరగతి ఫెయిల్ అయిన ప్రతి విద్యార్థి పరీక్షకు సిద్ధం కావాలి

- ఫీజులు కట్టని విద్యార్థులు కూడా పదవ తరగతి పరీక్షలకు హాజరుకావచ్చు

**చాగలమర్రి,మే21,ప్రభాతవార్త:** ఈనెల 24వ తేది నుంచి జరిగే పదవ తరగతి సప్లమెంటరీ పరీక్షలకు ఫెయిల్ అయిన విద్యార్థులు ఫీజులు కట్టిన వారితోపాటు ఫీజులు కట్టకుండా ఉన్నవారు కూడా పరీక్షలకు హాజరై రాయవచ్చని మండల విద్యాశాఖ అధికారి అనురాధ తెలిపారు. 24వ తేదిన ఫస్ట్ లాంగ్వేజ్, 25వ తేదిన సెంకడ్ లాంగ్వేజ్, 27న థర్డ్ లాంగ్వేజ్, 28న మ్యాథ్స్, 29న ఫిజిక్స్, 30వ తేదిన బయాలాజి, 31న సోషల్ స్టడీస్, జూన్ 1న ఓఎస్ ఎస్ఈ పేపర్, జూన్ 2న ఓఎస్ఎస్సెసీ పేపర్-2 పరీక్షలు జరుగుతాయని ఆమె తెలిపారు. ఈ ఏడాది మార్చి పదవ తరగతి పరీక్షలు రాసి ఫెయిల్ అయిన విద్యార్థులు, విద్యార్థినిలు పరీక్ష ఫీజు కట్టకపోయిన పరీక్షలకు హాజరుకావచ్చన్నారు. ప్రతి విద్యార్థి ఆన్‌లైన్‌లో తమ హాల్‌టిక్కెట్లను డౌన్‌లోడ్ చేసుకుని



ఆళ్లగడ్డ ఎద్దులపాపమ్మ హైస్కూల్, జెడ్పీ బాలికల హైస్కూల్ ఆళ్లగడ్డలో పరీక్షలు రాయాలని తెలిపారు. కావునా ఫెయిల్ అయిన ప్రతి విద్యార్థి ఫీజులు కట్టకపోయిన హాల్‌టిక్కెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చని తెలిపారు.

## హిందూ సమాజంలో వృత్తులను బట్టి ఏర్పడిన కులాల్లో విబేధాలు లేవు



**కర్నూలు విద్య, మే 21, ప్రభాతవార్త:** భారత దేశంలో అన్ని కులాలు సమానమని వృత్తుల ద్వారా ఏర్పడిన కులాల వారు ఒకరి కులాన్ని మరోకరు గౌరవించుకుంటూ సమసమాజ నిర్మాణంలో విశ్వహిందూ పరిషత్ తీవ్రంగా కృషిచేస్తుందని తెలిపారు. విశ్వహిందూ పరిషత్ జిల్లాశాఖ అధ్వర్యంలో మంగళవారం శ్రీచెన్నకేశవ స్వామి ఆలయ మండపంలో జరిగిన కుల సంఘాల, దేవాలయ కమిటీల సమావేశంలో విశ్వహిందూ పరిషత్ కేంద్రీయ సంయుక్త ప్రధాన కార్యదర్శి కుప్పగంతుల కోటేశ్వరశర్మ మాట్లాడుతూ సనాతన హిందూ దేశమైన భారత దేశంలో ఒకప్పుడు అన్ని కులాల వాళ్లు అనగా తమ తమ వృత్తుల అధారంగా ఏర్పడిన కులాల్లో సమానమైన గౌరవభావంతో కలిసిమెలసి జీవించేవారని పేర్కొన్నారు. మమ దీక్ష హిందూ రక్ష-మమ మంత్ర సమానత అన్నధ్యేయ మంత్రాలను హిందూ సమాజానికి ఇచ్చి ఏవరైతే హిందూ సమాజం నుంచి విడగొట్టబడ్డారో వారందరిని తిరిగి తీసుకువచ్చే ఒక మహాయజ్ఞంలో పాలుపంచుకోవడం జరిగిందని తెలియజేశారు. కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ దక్షణాధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు నందిరెడ్డి సాయిరెడ్డి, ఉపాధ్యక్షులు సోమిశెట్టి వెంకటరామయ్య, కర్నూలు జిల్లా అధ్యక్షులు గోరంట్ల రమణ, కర్నూలు నగర అధ్యక్షులు టిసి మద్దిలేటి, శ్రీచెన్నకేశవ స్వామి ఆలయ కమిటీ అధ్యక్షులు అర్య నరసింహులు, కార్యదర్శి సర్దార్ చెన్నకేశవరాజు, రాష్ట్ర కోశాధికారి సందడి మహేశ్వర్, సాహ శాధికారి గుండా సుబ్రమణ్యం, జిల్లా కార్యదర్శి మాళిగి బానుప్రకాష్, సహకార్యదర్శులు గూడూరు గిరిబాబు, గోవిందరాజులు, ఈపూరి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ మద్యం పట్టివేత



**నందవరం, మే 21, ప్రభాతవార్త:** అక్రమ మద్యం తీసుకువస్తున్న ఒక వ్యక్తిని అరెస్టు చేసినట్లు నందవరం ఎస్ఐ తిమ్మయ్య తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని నాగలదిన్నె తుంగభద్ర వంతెన దగ్గర కర్నాటక మద్యాన్ని తరలిస్తున్న తుంగభద్ర బ్రిడ్జి చెక్‌పోస్టు తనిఖీ చేస్తుండగా ఎమ్మిగనూరు మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన గొళ్ళ రామకృష్ణ మద్యంతో పట్టుబడ్డారు. వారి వద్ద నుండి ఒరిజినల్ విస్కీ 576, 90 ఎంఎల్ టెట్రా ప్యాకెట్లు, ద్విచక్రవాహనాన్ని స్వాదీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు నందవరం మండల ఎస్ఐ తెలిపారు. ఈసందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఇతర రాష్ట్రాల మద్యం పేకాట వంటి వాటిలో పట్టుబడిన వారిని ఉపేక్షించేది లేదని అట్టివారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు జారీచేశారు. ఈకార్యక్రమంలో సోమశేఖర్, మల్లిఖార్జున పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## జననేత చెరుకులపాడు నారాయణరెడ్డి

--చెరుకులపాడులో నారాయణరెడ్డి 7వ వర్థంతి .....



**వెల్దుర్తి,మే21,ప్రభాతవార్త :** పత్తికొండ నియోజకవర్గ ప్రజల సమస్యలు తీర్చిన జననేతగా దివంగత చెరుకులపాడు లక్ష్మీనారాయణరెడ్డి అందరి మన్ననలు పొందారు.మండలంలోని చెరుకులపాడు గ్రామంలో నారాయణరెడ్డి 7వ వర్థంతిని మంగళవారం ఆయన భార్య పత్తికొండ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి, ఆయన సోదరుడు రాష్ట్ర వైకాపా కార్యదర్శి చెరుకులపాడు ప్రదీప్‌కుమార్‌రెడ్డి,కుటుంబసభ్యులు భాధతప్త హృదయాలతో నిర్వహించారు.గ్రామంలోని ఆయన సమాధిపై ప్రక్కన ఉన్న చెరుకులపాడు శివారెడ్డి సమాధిపై,ఆయన అనుచరుడు సాంబశివుడు చిత్రపటానికి వారు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.పత్తికొండ నియోజకవర్గంలోని 5 మండలాల నుంచి ఆయన అభిమానులు,వైకాపా నాయకులు,కార్యకర్తలు వచ్చి తమ అభిమాన నేతకు నివాళులు అర్పించారు.గతంలో పత్తికొండ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్‌గా ఉన్న సమయంలో తమ గ్రామాల్లోని సమస్యలను పరిష్కరించి ప్రజల మన్ననలు పొందిన నాయకుడు నారాయణరెడ్డి అని గుర్తు చేసుకున్నారు.గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు ప్రస్తుత ముఖ్యమంత్రి,అప్పటి ప్రతిపక్షనేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమక్షంలో చెరుకులపాడు నారాయణరెడ్డి తనభార్య అప్పటి కెడిసిసిబి ఛైర్మెన్ కంగాటిశ్రీదేవి,నియోజకవర్గంలోని ఆయా గ్రామాల సర్పంచులు,ఎంపిటిసిలు,జడ్పీటిసీలతో కలిసి వైకాపాలో చేరారు.అప్పటి నుంచి గ్రామస్థాయి నుంచి వైకాపా పార్టీని బలోపేతం చేస్తూ అప్పటి ప్రభుత్వంపై ప్రజల సమస్యల పరిష్కారానికై పోరాటం చేసే వ్యక్తిని ఎదుగుదలను ఓర్వలేక హతమార్చారు.నారాయణరెడ్డిని హత్యచేసి 7 సంవత్సరాలు కావస్తుందంటే నమ్మశక్యం కావడం లేదని వైకాపా నాయకులు గుర్తుచేసుకున్నారు.నారాయణరెడ్డి హత్య అనంతరం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పత్తికొండ వైకాపా ఇంచార్జ్‌గా ఆయన భార్య కంగాటిశ్రీదేవిని నియమించారు.ఆ తర్వాత వచ్చిన సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రంలోనే మొట్టమొదటి ఎమ్మెల్యే టికెట్‌ను పత్తికొండకు ఆమె పేరును పాదయాత్రలో ప్రజల ముందే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటించారు.అప్పటి నుంచి నారాయణరెడ్డి ఆశయాలకు అనుగుణంగా కష్టపడిన కంగాటి శ్రీదేవి పత్తికొండ ఎమ్మెల్యేగా గెలుపొంది నేటి ఎన్నికల వరకు ప్రజలతో మమేమకై నియోజకవర్గంలోని అన్ని గ్రామాల అభివృద్ధికి పాటుపడింది.ఈ సందర్భంగా చెరుకులపాడు ప్రదీప్‌కుమార్‌రెడ్డి,కంగాటిశ్రీదేవిలు మాట్లాడుతూ తమ కుటుంబంపై ప్రజలు చూపుతున్న ఆదరాభిమానాలను మరువలేమన్నారు.ఆ భగవంతుడు తన భర్తను తన నుంచి దూరం చేసిన ఇంత మంది ప్రజల గుండెల్లో నారాయణరెడ్డి బ్రతికే ఉన్నాడని మీలోనే నారాయణరెడ్డిని చూసుకుంటానని ఆమె ఉద్వేగానికి లోనయ్యారు.ఈ కార్యక్రమంలో చెరుకులపాడు ప్రదీప్‌కుమార్‌రెడ్డి,కంగాటి వాసంతమ్మ,క్రిష్ణగిరి ఎంపిపి కంగాటి వెంకటరామిరెడ్డి,బూర్గల సర్పంచ్ భువనేశ్వరి,వైకాపా యువనాయకులు కంగాటి రాంమోహన్‌రెడ్డి,కంగాటి శివారెడ్డి,కంగాటి వంశీధర్‌రెడ్డి,కంగాటి కుటుంబసభ్యులు,వైకాపా నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నిత్యన్నదాన వితరణకు లక్ష రూపాలయలు విరాళం



**శ్రీశైలంప్రాజెక్టు,మే21,ప్రభాతవార్త :** శ్రీశైలం మహపుణ్యక్షేత్రంలో దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్యన్నదాన వితరణ పథకంనకు హైదరాబాద్ వాస్తవ్యులు శశీధర్‌రెడ్డి కుటుంబ సభ్యులు రూ.1,00,000/-ల విరాళమును ఏఈఓ ఎం.ఫణిధర ప్రసాదుకు అందజేసారు.ముందుగా శ్రీస్వామిఅమ్మవార్లను దర్శించుకోని అనంతరం దాతలు విరాళంను అందజేసారు.తదుపరి దాతలకు శ్రీస్వామివార్ల శేషవస్త్రాలతో సత్కరించి లడ్డూ ప్రసాదాలను దాతలకు అందజేసారు.

## 10వతరగతి సప్లిమెంటరీకి వరైనా విద్యార్థులు ఫీజు చెల్లించకున్నా పరీక్షలు రాయవచ్చు - ఎంఈఓ సుభాన్



**పగిడ్యాల, మే 21,ప్రభాతరవార్త :** 10వ తరగతి సప్లిమెంటరీ పరీక్షలకు ఎవరైనా విద్యార్థులు ఫీజు చెల్లించకున్నా పరీక్షలు రాయవచ్చనీ మండల విద్యాశాకాధికారి -1 పి.సుభాన్, మండల విద్యాశాఖాధికారి -2 మురళీమోహన్‌రెడ్డి తెలిపారు. మంగళవారం వారు మాట్లాడుతూ విద్యార్థులు ఫీజు చెల్లించకున్నా పరీక్ష రాయడానికి అనుమతి వుందన్నారు. వారికి హల్‌టికెట్లు కూడా డౌన్‌లోడ్ అవుతున్నాయనీ నంద్యాల జిల్లా విద్యాశాకాధికారి తెలిపారనీ అన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎవరైనా ఉన్నచో ఆవిద్యార్థుల తల్లిదండ్రులకు తెలియజేసి వారందరు సప్లిమెంటరీ పరీక్షలు రాసేందుకు దోహదపడాలనీ మండల విద్యాశాకాధికారి -1 పి.సుభాన్, మండల విద్యాశాకాధికారి -2,మురళీమోహన్‌రెడ్డి కోరారు.

## చెరుకులపాడు నారాయణరెడ్డికి ఘన నివాళులు



**తుగ్గలి,మే 21,ప్రభాతవార్త :**

పత్తికొండ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ భర్త చెరుకులపాడు నారాయణరెడ్డి 7వ వర్థంతి సందర్భంగా మంగళవారం మండల పరిధిలోని జొన్నగిరి గ్రామంలో ఆ గ్రామ వైసిపి నాయకులు గుంత రఘు మరి కొంతమంది నాయకులతో కలిసి నారాయణరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అలాగే చెరుకులపాడు గ్రామంలో ఆయన సమాధి వద్ద తుగ్గలి మండల వైసిపి నాయకులు టిఎండి హుస్సేని,తుగ్గలి శ్రీనివాస్‌రెడ్డి,పగిడిరాయి జగన్నాథ్‌రెడ్డి,పెండేకల్ భాస్కర్‌రెడ్డి, ఎర్రగుడి రామచంద్రారెడ్డి,రాతన మోహన్‌రెడ్డి,తుగ్గలి మోహన్‌రెడ్డి,తుగ్గలి చంద్రశేఖర్‌రెడ్డి,రాంపల్లి నాగభూషణంరెడ్డి,అట్ల గోపాల్‌రెడ్డి,బసిరెడ్డి,బొందిమడుగుల మునిరెడ్డి,ఈశ్వర్‌రెడ్డితో పాటు మరింత మంది ఆయన సమాధి వద్ద ఘన నివాళులు అర్పించారు.

## గంజాయి పట్టివేత..

**ఆదోని,మే 21,ప్రభాతవార్త :**

మండల పరిధిలోని సంతెకూడ్లూరు గ్రామంలో భారీ మొత్తంలో గంజాయిని కర్ణాటక పోలీసులు పట్టుకున్నారు. సంతెకుడ్లూరు గ్రామంలో రవి,చంద్ర అనే సోదరులు కలిసి వ్యవసాయం చేస్తున్నారు. ఈజీ మనీకి అలవాటు పడిన అన్నదమ్ములు గుట్టుచప్పుడు కాకుండ చిన్న గోనెహాల్ గ్రామ పరిధిలో ఉన్న తమ పొలంలో గంజాయి సాగు చేసి గత రెండేళ్లుగా బళ్లారిలో విక్రయిస్తున్నారు. ఇటీవల బళ్లారి కోల్ బజార్ పోలీస్‌స్టేషన్ పరిధిలో గంజాయి అమ్ముతూ పట్టుబడిన నింధితుడుని విచారించగా ఆదోని నుండి రవి,చంద్ర అనే వారు తనకు గంజాయి సప్లై చేస్తున్నారన్నారు. తెలిపిన వివరాల మేరకు కేసులో భాగంగా మంగళవారం సంతెకూడ్లూరు గ్రామానికి వచ్చి రవి సోదరుల ఇంట్లో సోదాలు చేయగా 50కేజీల గంజాయి లభ్యమైంది. 6సంచుల్లో విలువైన గంజాయి స్వాధీనం చేసుకున్న కర్ణాటక పోలీసులు నింధితులను అరెస్టు చేసి బళ్లారికి తరలించారు. ఈ కేసులో ఇంకా ఎవరెవరు ఉన్నారని విచారణ చేసి తెలుపుతామని బళ్లారి కోల్ బజార్ సిఐ ధర్మాకర్ తెలిపారు.

# పోస్టల్ అర్డిల్లో గోల్‌మాల్,రూ 3.50లక్షలు స్వాహా


విలేర్లతో మాట్లాడుతున్న బాదితులు

**నంద్యాల, మే 21,ప్రభాతవార్తప్రతినిధి :** సమాజములో కుళ్ల కుతత్రాలు నానాటికి పేరిగి పోతున్నాయి.నిజాయితి అనే పదము కనుచూపు మేరులో కనిపించడము లేదు. బయట ప్రపంచముతో ఉన్న వారికి నమ్మలేక మహిళలు బ్యాంకులు, పోస్టాఫీసులల్లో అర్డిలు, సేవింగు చేసుకుంటే డబ్బుల రక్షణతో పాటు అంతకు అంత వడ్డీ రూపములో వస్తుందని కొండంత అశతో మహిళలు వీటిని నిమ్మి డబ్బులను సేవింగు చేస్తున్నారు. అయితే నేడు అందులో కూడా డబ్బులకు రక్షణ లేక పోవడము వారి బాదలను ఎవరిక చెప్పుకోవాలో తెలియని స్థితిలో మహిళలు ఉన్నారు. అలాంటి సంఘటన శ్రీరంగాపురములో చోటు చేసుకుంది .రుద్రవరము మండలంలోని శ్రీరంగాపురము గ్రామంలోని పోస్టల్ అర్డి,సేవింగ్ కు సంబందించితన ఖాతాల్లో గోల్‌మాల్ చోటు చేసుకోవడముతో రూ 3.50లక్షలు స్వాహా అయిందని బాదితులు అంటున్నారు. వివరాలోకి వెల్లితే అళ్లగడ్డ నియోజక వర్గం పరిదిలోని శ్రీరంగాపురము గ్రామానిక చెందిన 26మంది మహిళలు గాజులపల్లె పోస్టాపీసులో అర్డిల రూపములో రూ 3.50లక్షలు సేవింగు చేశారు.పోస్టాఫీసుల్లో పని చేస్తున్న ఉద్యోగిశరత్ నాయక్ అనే శ్రీరంగాపురము గ్రామానికి చెందిన 62మంది మహిళల సేవింగు ఖాతాల్లోని రూ 3.50లక్షల స్వాహా చేశాడని మహిళలుఅంటున్నారు. తాము కూలీ నాళి చేసిన కూడబెట్టుకున్న డబ్బులు ఇక్కడి దాస్తే ఇంటి దొంగనే కన్నము వేశాడనే రీతిలో ఇందులో పని చేస్తున్న వ్యక్తినే మా డబ్బులు కాజేశాడని వాపోయారు.ఈవిషంపై సబ్ పోస్టుమాస్టరు రాజేశ్వరీ మాట్లాడుతూ మీ డబ్బులు ఎక్కడిక పోవని నిందితునిపై శాఖాపరమైన చర్యలు తీసుకుని మీకు న్యాయం చేస్తామని మామీ ఇచ్చారు. దీనిపై ఉన్నతాదికారులు విచారణ చేట్టారని ఎవరు అందోళన చెందాల్సిన అవసరమే లేదన్నారు.


మాట్లాడుతున్న పోస్టుమాస్టరు

# కౌంటింగ్ నిర్వహణకు పక్కాగా ఏర్పాట్లు చేస్తున్నాం

**-జూన్ I నాటికి కౌంటింగ్ ఏజెంట్ల పేర్లు ఇవ్వాలి**

**-కౌంటింగ్ హాల్‌లోకి మొబైల్ ఫోన్ అనుమతి లేదు**

**-జిల్లా కలెక్టరు,జిల్లా ఎన్నికల అధికారి డా.జి.సృజన**



**కరూ ్నలు, మే 21, ప్రభాతవార్తః** రాయలసీమ యూనివర్సిటిలో కౌంటింగ్ నిర్వహణకు పక్కాగా ఏర్పాట్లు చేస్తున్నామని జిల్లా కలెక్టరు, జిల్లా ఎన్నికల అధికారి డా.జి.సృజన రాజకీయ పార్టీల ప్రతినిధులకు తెలియజేశారు. మంగళవారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో ఎన్నికల కౌంటింగ్ నిర్వహణపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టరు సమావేశం నిర్వహించారు. ఈసందర్బంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ పోటీలో ఉండే అభ్యర్థుల కౌంటింగ్ ఏజెంట్లను ఫార్మ్-18 ద్వారా నియమించుకోవాల్సి ఉంటుందని ఏ టెబుకి ఐతే కౌంటింగ్ ఏజెంట్‌ను నియమించి ఉంటారో ఆ టెబుల్ వద్దనే కౌంటింగ్ ఏజెంట్లు ఉండాలన్నారు. ఒక ఏజెంట్ కేవలం ఒక టెబుల్‌కు మాత్రమే కేటాయించుకోవాల్సి ఉంటుందని రాజకీయ పార్టీ ప్రతినిధులకు తెలియజేశారు. జూన్ 1వ తేది నాటికి కౌంటింగ్ ఏజెంట్లను నియమించుకోవాలనుకుంటున్న వారి పేర్లను ఇచ్చినట్లయితే వారికి ఫోటో ఐడి కార్డులు టేబుల్ బ్యాడ్జిలు త్వరితగతిన ఇచ్చేందుకు వీలు అవుతుందన్నారు. కర్నూలు, ఆధోని అసెంబ్లీ, పార్లమెంటుకు సంబంధించిన ఈవిఎం యంత్రాలను లైఫ్ సైన్స్ బ్లాక్‌లో కోడుమూరు, ఎమ్మిగనూరు, ఆలూరు, పాణ్యం అసెంబ్లీ పార్లమెంటుకు సంబంధించిన ఈవిఎం యంత్రాలను ఇంజనీరింగ్ బ్లాక్‌లో మంత్రాలయం, పత్తికొండ పార్లమెంటు, అసెంబ్లీకి సంబంధించిన ఈవిఎం యంత్రాలను లైబ్రరీ బ్లాక్‌లో భద్రపరచడం జరిగిందన్నారు. పోస్టల్ బ్యాలెట్‌లు అయా నియోజకవర్గాల హెడ్ క్వార్టర్స్ సబ్ ట్రెజరీ కార్యాలయాల్లో స్ట్రాంగ్ రూంలలో భద్రపరచడం జరిగిందని కౌంటింగ్‌కు ఒకటి లేదా రెండు రోజులు ముందే రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పోస్టల్ బ్యాలెట్‌లను అయా నియోజకవర్గాల హెడ్ క్వార్టర్ సబ్ ట్రెజరీ కార్యాలయలలోని స్ట్రాంగ్ రూంల నుంచి జిల్లా ట్రెజరీ కార్యాలయానికి తీసుకువచ్చేందుకు చర్యలుచేపడతామని ఎప్పుడు వెళ్తామనే తేది నోటీసు రూపంలో రాజకీయ పార్టీల ప్రతినిధులకు తెలియజేయడం జరుగుతుందన్నారు. ఈవిఎం కౌంటింగ్‌కు సంబంధించి ప్రతి కౌంటింగ్ టెబుల్ మీద కౌంటింగ్ సూపర్‌వైజర్ కౌంటింగ్ అసిస్టెంట్స్, మైక్రో అబ్జర్వర్‌లతో పాటు ఈవిఎంలను తీసుకొని వచ్చేందుక గాను అటెండర్ కూడ ఉంటారన్నారు. కౌంటింగ్ ప్రక్రియ 14 టెబుల్స్ మీద జరుగుతుందని కలెక్టరు పేర్కొన్నారు. అందుకు అవసరమైన సిబ్బందిని నియమించుటకు ఎన్నికల కమిషన్ వారు ఇచ్చిన సాఫ్ట్‌వేర్‌లో రాండమైజేషన్ చేసి టీమ్‌లుగా ఏర్పాటు చేయడం జరుగుతుందని ఏ నియోజకవర్గానికి వారిని కేటాయించడం జరిగిందనే రాండమైజేషన్ జూన్ 3వ తేది అబ్జర్వర్ సమక్షంలో జరుగుతుందని కలెక్టరు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో డిఆర్వో మధుసూధన్‌రావు, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## గొడ్డలితో యువకుడిపై దాడి-అసుపత్రికి తరలింపు



**నంద్యాల, మే 21,ప్రభాత వార్తప్రతినిది :** మహనంది మండలంలోని గాజులపల్లె గ్రామంలో ఇర్ఫాన్ అనే యువకుడిపై గొడ్డలితో దాడి చేయగా తీవ్రంగా గాయపడ్డారు. అతనినినంద్యాల ప్రభుత్వం అసుప త్రికి తరలించారు.వివరాలోకి వెల్లితే మహానంది మండలము గాజులపల్లె గ్రామంలో ఇర్ఫాన్ అనేయువకుడు బైకుపై వెళ్లతుండగా ముగ్గరు వ్యక్తులు ఇర్ఫాన్‌పై గొడ్డలితో దాడికి పాల్పడ్డారు.దీనితో అతనిని 108లో నంద్యాల ప్రభుత్వం అసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.పోలీసులు కేసునమోదు చేసుకుని నిందితుల కోసం గాలిస్తున్నారు.

## టూటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో కార్డన్ సెర్చ్ నిర్వహణ

**నంద్యాల క్రైం, మే 21, ప్రభాతవార్తః** నంద్యాల జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి అదేశాల మేరకు నంద్యాల జిల్లాలోని అన్ని పోలీస్‌స్టేషన్ పరిధిలోని కార్డన్ సెర్చ్ నిర్వహించామని టూటౌన్ సిఐ రాజారెడ్డి తెలిపారు. సమస్యాత్మక గ్రామాల్లో అన్ని రాజకీయ పార్టీ నాయకులతో జూన్ 4న జరగనున్న కౌంటింగ్‌ను దృష్టిలో వుంచుకొని ఎటువంటి అల్లర్లు చేలరేగకుండా పోలీస్ అధికారులు, గ్రామ పెద్దలు ప్రజలతో మమేకమయి ఉంటారన్నారు. జిల్లాలో మొత్తం పోలీస్‌యాక్టు ఉందని తెలిపారు. కార్డన్ సెర్చ్‌లోని భాగంగా రౌడీషిటర్లు, నేరచరిత్ర గలవారిని, అనుమానితులకు కౌన్సిలింగ్ కూడ ఇవ్వడం జరిగిందన్నారు. విశ్వననగర్‌లో కార్డన్ సెర్చ్ నిర్వహిస్తుండగా సరైన ధృవపత్రాలు లేని 17 మోటార్ సైకిల్, ఒక ఆటో, కారును మొత్తం 17 వాహనాలు స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు.

## కోట మాసమ్మ విగ్రహానికి వెండితొడుగు బహూకరణ...



**మిడుతూరు, మే21, ప్రభాతవార్త;** మండల కేంద్రమైన మిడుతూరులోని కోట మాసమ్మ విగ్రహానికి వెండి తొడుగును దాతలు సోకరాభి, హిమబిందులు బహూకరించారు. శ్రీలక్ష్మి చెన్నకేశవస్వామి ఆలయ ఆవరణ కోటగోడ నిర్మితమై ఉంది. ఈ కోట గోడకు మాసమ్మ గ్రామదేవత కొలువై ఉంది. గ్రామానికి రక్షణగా మాసమ్మ వెలిసిందని, ఇక్కడ భక్తుల నమ్మకం. స్థానికంగా భక్తులు శుభకార్యాలకు ఎక్కడికి వెళ్లాలన్నా ముందుగా కోట మాసమ్మకు పూజలు చేసి కాయ కర్పూరం అందజేసి ముందుకు కదలడం సాంప్రదాయం. కోట మాసమ్మకు పూజ చేసి బయలుదేరితే ఎక్కడ ఎటువంటి ఆటంకాలు ఉండవని నమ్మకం, ప్రతీతి. ఇంతటి ప్రాముఖ్యత కలిగిన కోటమాసమ్మ విగ్రహానికి దాతలు సోకరాభి, హిమబిందులు లక్ష రూపాయలు విలువచేసే వెండి తొడుగును గ్రామంలో ఊరేగింపుగా తీసుకొచ్చి దేవాలయం పూజారికి అప్పగించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, సఖీనాబీ, రాధిక, రెహనా తదితరులు పాల్గొన్నారు.

## అరోగ్యశ్రీ సేవలు బంద్

**నంద్యాల,మే 21,ప్రభాతవార్తప్రతినిధి :** రాష్ట్రంలో మే 22నుండి అరోగ్యశ్రీ సేవలు నిలిపి వేస్తున్నట్లు ఎపి ప్రభుత్వానికి స్పెషాల్టి అసుపత్రుల సంఘం తెలిపింది.ఈ మేరకు సోమవారము ఓ లేఖను రాసింది. అరోగ్యశ్రీ ట్రస్టు సిఈఓ లక్ష్మిషాకు రాసిన ఈ లేఖలో పెండింగు బిల్లులు చెల్లించక పోవడాన్ని ప్రస్తావించింది. మే 22 నుంచి ఎపిలోని వివిద ప్రేటు అసుపత్రుల్లో అరోగ్యశ్రీ సేవలు నలిపివేస్తామని స్పష్టము చేసింది.గతేడాది అగస్టు నుంచి ఉన్న రూ 1,500 కోట్ల పెండింగు బిల్లులు చెల్లించాలని విజ్ఞప్తి చేసింది.సుదీర్గ కాలంగా బిల్లుఉ పెండింగులో ఉండటముతో తప్పనిసరి పరిస్థితుల్లోనే తాము ఈనిర్ణయం తీసుకోవాల్సి వస్తోందని స్పెషాల్టి అసపుత్రుల సంఘం తెలిపింది. పలుమార్లు ఈలేఖలు రాసినా ఇప్పటికి వరకు కేవలము 50కోట్లు మాత్రమే చెల్లింపులు చేశారని లేఖలో పేర్కొంది, దీనితో నేటి నుండి ఎపి వ్యాప్తంగా అరోగ్యశ్రీ సేవలు నిలిచి పోతున్నాయి. అత్యవసర చికిత్స పొందడానికి వెళ్లువారు, ఇతర పేదవారు ఏమి చేయాల్లో అర్థము కాక విల విలాడుతున్నారు.దీనికి తోడు ఏపిలో ఉన్న ప్రస్తుత ప్రభుత్వం అపదర్మ ప్రభుత్వమాయే

## ఈనెల 24 నుండి పదవతరగతి అడ్వాన్స్‌డు సప్లమెంటరీ పరీక్షలు

**కర్నూలు విద్య, మే 21, ప్రభాతవార్తః** జిల్లాలో ఎస్ఎస్‌సి అడ్వాన్స్‌డు సప్లమెంటరీ పరీక్షలు ఈనెల 24 నుండి 03-06-2024 వరకు జరగనున్నాయి. ఈపరీక్షలకు జిల్లా నుండి మొత్తం 17,458 మంది విద్యార్థిని విద్యార్థులు ధరఖాస్తు చేసుకున్నారు. కర్నూలు జిల్లా వ్యాప్తంగా 69 సెంటర్లను ఏర్పాటు చేయడం జరిగింది. ఇందుకు గాను 69 మంది చీఫ్ సూపరింటెండెంట్ అఫీసర్లు, 69 మంది డిపార్టుమెంటల్ అఫీసర్స్‌ను, ఫ్లయింగ్ స్క్వాడ్స్, సిట్టింగ్ స్క్వాడ్స్‌ను ఏర్పాటు చేశారు. కంట్రోల్ రూంను ఏర్పాటు చేశారు. ఫోన్ నంబర్లు 9885716544, 9000822394 ఏర్పాటు చేసినట్లు జిల్లా ఉన్నతాధికారులు తెలిపారు.

## మహిళా ఆత్మహత్య



**చాగలమర్రి,మే21,ప్రభాతవార్త:** చాగలమర్రి పట్టణంలోని చింతలచెరువు రస్తాకు చెందిన కొర్ర వెంకటసుబ్బమ్మ(52) పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. ఎస్ఐ రమణయ్య తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన చంద్రశేఖర్‌రెడ్డి, వెంకటసుబ్బమ్మలకు ఇద్దరు సంతానం. బంధువుల ఇంటికి పంపలేదన్న ఒకే ఒక కారణంతో మనస్థాపానికి గురై పురుగుల మందు సేవించి ఆత్మహత్యకు పాల్పడిందన్నారు. కుటుంబీకులు స్థానిక కేరళ వైద్యశాలకు తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ తెలిపారు.

## చెన్నకేశవ స్వామివారి కళ్యాణానికి పట్టువస్త్రాలు



**ఆవుకు, మే 21, ప్రభాతవార్తః** ఆవుకు పట్టణంలో వెలసిన శ్రీభూలక్ష్మి సమేత చెన్నకేశవస్వామి వారికి వైఎస్సార్‌సీపీ ముఖ్య నాయకులు చల్లా విఘ్నేశ్వర్‌రెడ్డి మంగళవారం పట్టువస్త్రాలను సమర్పించారు. ఆవుకు పట్టణంలోని భూలక్ష్మీ సమేత చెన్నకేశ్వస్వామి తిరుకళా ్యణ వారోత ్సవాల్లో భాగంగా మంగళ వారం తెల్లవారుజామున స్వామివారి కళ్యాణానికి పట్టువస్త్రాలు, తలంబ్రాల బియ్యం,మాంగల్యం సమర్పించి స్వామివారి కళ్యాణాన్ని తిలకించి ప్రతే ్యక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా చల్లా విఘ్నేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ స్వామివారి ఆశీస్సులు ప్రజలందరికి ఉండాలని ఆయన కోరారు. వైఎస్సార్‌సీపీ నాయకులు పోతిరెడ్డి శ్రీనివాసరెడ్డి, రైతు సంఘం, ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## డంపింగ్‌యార్డులో కూలిన గోడలు

**నంద్యాల విద్య, మే 21, ప్రభాతవార్తః**

జిల్లా కేంద్రంలోని నంద్యాలలో డంపింగ్‌యార్డు వ్యవస్థ అస్తవ్యస్తమవుతుంది. అధికారులు పట్టించుకున్న పాపన పోవడం లేదు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యమా...సిబ్బంది నిర్లక్ష్యమా..నష్టానికి బాధ్యులు ఎవరంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. స్వర్గధామం వైపున కూలిన గోడ నాసిరకం కట్టడ నిర్మాణమే కారణమని పలువురు వాపోతున్నారు. అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహారిస్తు గుట్టుచప్పుడు కాకుండా ఓ కాంట్రాక్టర్‌తో గోడ నిర్మాణం నాసిరకంగా నిర్మించారు. మూడు చోట్ల పగిలిన గోడలు బయటకు పొక్కకుండా కాం ట్రాక్టర్‌తో అధికారులు మంతనాలు సాగిస్తున్నట్లు సమాచారం. జిల్లా కలెక్టరు చొరవచూపి దీనిపై సమగ్ర దర్యాప్తు జరపాలని ప్రజలు కోరుతున్నారు.



## ఇది మీకు తెలుసా.....

## - పెట్రోల్ బంకుల్లో ఇవి ఫ్రీ



**నంద్యాల విద్య, మే 21, ప్రభాతవార్తః** మన చుట్టు ఉన్న పరిసరాల్లో అడుగడుకు పెట్రోల్ బంకులు ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వం పెట్రోల్ బంకులు ఏర్పాటు చేసినప్పుడు ప్రజలకు కొన్ని ఉచిత సేవలు అందించే నిబంధనలపై పెట్రోల్ బంకులు జారీచేస్తాయి. మనలో చాల మందికి పెట్రోల్ బంకుల్లో లభించే ఉచిత సేవల గురించి చాల మందికి తెలియదు. పెట్రోల్ బంకుల యజమానులు కూడ అవగాహన కల్పించరు. పత్రికల ద్వారా వారికి అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంది. పెట్రోల్ బంకుల్లో లభి ంచే ఉచిత సేవల్లో ముఖ్యంగా ఫస్ట్‌ఎయిడ్ బాక్స్ ఉంటుంది.చిన్నపాటి ప్రమాదాలకు గురయినప ్పడు క్లినిక్‌ల్లో అందించే ఫస్ట్‌ఎయిడ్ కిట్‌ను పెట్రోల్ బంకులోనే పొందవచ్చు. ప్రయాణాల్లో తలనొప్పి, జ్వరం, వాంతులు, విరేచనాలతో పాటు ఇతర ఇబ్బందులకు గురయిన వారికి పెట్రోల్ బంకుల్లో ఉచితంగా ఇచ్చే మందులను అందుబాటులో ఉంచాలని కేంద్ర ప్రభుత్వం అదేశించింది. వీటితో పాటు పరిశుభ్రమైన మరుగుదొడ్లు అందుబాటులో ఉంచాలి. త్రాగడానికి బాటిల్‌లో తీసుకెళ్లడానికి ఖచ్చితమైన మినరల్ వాటర్ సౌకర్యం కల్పించాలి. వాహనాల టైర్లకు ఉచితంగా గాలి నింపాలి.వీటిలో దేని విషయంలోనైనా అసౌకర్యం ఏర్పడితే సిపిజిఆర్ఎఎంఎస్-హెచ్ఓఎంఈ ఈవెబ్‌సైట్‌లో నేరుగా కేంద్ర ప్రభుత్వానికి కంప్లెయిట్ ఇవ్వవచ్చు ఇచ్చిన మరుక్షణం తక్షణ పరిష్కారం కూడ లభిస్తుంది. అలాగే బంకు యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు దాని లైసెన్స్‌ను రద్దుచేసే అవకాశం ఉంది. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పలువురు సూచిస్తున్నారు.

## ఎలక్షన్ నేరాల్లో పాల్గొంటే కఠిన చర్యలు తప్పవు - సిఐ కె శ్రీనివాసులు



**దేవనకొండ,మే 21,ప్రభాతవార్త :** ఎవరైనా ఎలక్షన్ నేరాల్లో పాల్గొంటే అట్టివారిపై చట్టపరమైన చర్యలు తప్పవని సిఐ కె శ్రీనివాసులు హెచ్చరించారు. జిల్లా ఎస్పీ కృష్ణకాంత్,పత్తికొండ ఎస్‌డిపిఓ శ్రీనివాసరెడ్డిల ఉత్తర్వుల మేరకు జనరల్ ఎలక్షన్స్-2024 సందర్భంగా దేవనకొండ పోలీస్‌స్టేషన్ సిఐ శ్రీనివాసులు, సిబ్బంది,ఆస్పర్తి పోలీస్‌స్టేషన్ సిబ్బందితో కలిసి కార్డెన్ సర్ ్చ ఆపరేషన్‌లో భాగంగా మంగళవారం మండల పరిధిలోని పి కోటకొండ గ్రామంలో కార్డెన్‌సర్చ్ నిర్వహించారు. ఈ సందర్బంగా సిఐ మాట్లాడుతూ కార్డెన్‌సర్చ్‌లో భాగంగా గ్రామంలోని రౌడీషీటర్లను,సస్పెక్ట్‌షీట్లను మరియు ఓల్డ్ అరాక్స్ షెల్లర్స్ ఇళ్లను ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగిందన్నారు. జనరల్ ఎలక్షన్స్ జరిగిన తర్వాత ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండ ఉండుటకు ఈ సర్చ్ ఆపరేషన్ చేయడం జరిగిందన్నారు. ఈ ఆపరేషన్‌లో 93-కర్ణాటక మద్యం టెట్రా ప్యాకెట్లు,25-తెలంగాణ మద్యం బాటిళ్లను తీసుకెళ్తున్న ఓ వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు తెలిపారు. ప్రస్తుతం ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున అందురు ఎన్నికలు జరిగిన తర్వాత,ఫలితాలు వచ్చిన తర్వాత ఎవ్వారు కూడా ఎటువంటి అవాంచనీయ సంఘటనలలో పాల్గొనరాదన్నారు. ఎన్నికల కోడ్ జూన్ నెల 6వ తేదీ వరకు ఉంటుందన్నారు. అంతవరకు సెక్షన్ 144సిఆర్‌పిసి అమలులో ఉంటుందని కావున ఎవరు కూడా ఎటువంటి నేరాల్లో పాల్గొనరాదన్నారు.

## బడిఈడు పిల్లలతో బండచాకిరీ...

**-కలెక్టరు గారు కాస్త ఇటువైపు చూడండి...**



**నంద్యాల విద్య, మే 21, ప్రభాతవార్తః** బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించాలని ప్రభుత్వం చేస్తున్న కృషికి విద్యాశాఖ అధికారులు తూట్లు పొడుస్తుండడం విశేషం. విద్యార్థులచే బాక్స్‌లు మోహిస్తున్న సంఘటన నంద్యాల జిల్లా కోవెలకుంట్ల మండలంలో చోటుచేసుకుంది. విద్యార్థులకు సంబంధించిన సప్లమెంటరీ బాక్స్‌లు రావడంతో అక్కడున్న ఉపాధ్యాయులు, హెచ్ఎంలు విద్యార్థులను పిలిపించి వారు సప్లమెంటరీ బాక్స్‌లను (ట్రంక్‌పెట్టెలు) మోహిస్తు కూలీపనిచేయిస్తున్న దృశ్యం కనిపించింది. అక్కడే ఉన ్న హెచ్ఎం రాజయ్యను విద్యార్థులచే పనిచేయిస్తున్నారు ఏమి అని అడగ్గా మేం ఏమైనా తప్పుడు పనిచేయిస్తున్నామా ఈ పని పిల్లలు కాక మరేవరు చేస్తారు ఈ విషయాన్ని పెద్దగా చేయవద్దు అని హేళనగా మాట్లాడారు. ఈవిషయంపై జిల్లా విద్యాశాఖాధికారి కొండా సుధాకర్‌రెడ్డిని ప్రశ్నించగా ఆయన కూడ ఇది ఏమి పెద్ద విషయం కాదన్నారు. బడిఈడు గల పిల్లలు పాఠశాలల్లో చేర్పించేందుకు ప్రభుత్వం ప్రతే ్యక చర్యలు చేపట్టినప్పటికి బాలకార్మిక వ్యవస్థను ఈఅధికారులు సమర్థించడం చుస్తుంటే జిల్లాలో బాలకార్మికులు మరింత పెరిగే అవకాశం ఉందన్నారు. ప్రభుత్వ విదా ్యశాఖాధికారులు ఒక కూలీ పిల్లల మాదిరిగా విద్యార్థులతో పనిచేయించడం చాల దారుణమైన విషయమని ఈవిషయంపై జిల్లా కలెక్టరు ప్రతే ్యక చొరవతీసుకొని అధికారులపై చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

## నా ఖాతలో నాకు తెలియకుండానే యూనియన్ బ్యాంకులో డబ్బులు మాయం

- **ఖాతాదారుడు షేక్.మహెబుబ్‌బాషా**
- **రూ.49,999 డ్రాచేసిన సొమ్మును రికవరి చేయాలి**
- **నాకు న్యాయం జరగకపోతే బ్యాంకు అధికారులపై కేసు నమోదు చేస్తా**
- **సైబర్ నేరగాళ్ల పనినా లేక బ్యాంకు ఉద్యోగులే ఈ పనిచేశారా**



**ఆత్మకూరు మే21,ప్రభాతవార్త:** ప్రభుత్వ రంగ బ్యాంకులలో ఖాతాదారుడు తమ డబ్బును బ్యాంకులో దాచి పెట్టుకునేందుకు ముందుకు వెళ్తున్నారు. ఈ నేపథ్యం లోనే ఖాతాదారులకు తెలియకుండానే బ్యాంకులలో డబ్బులు మాయం అవుతున్న విషయం మంగళవారం వెలుగులోకి వచ్చింది. పట్టణంలోని రహ్మత్‌నగర్‌కు చెందిన షేక్.మహెబుబ్‌బాషా అనే ఖాతాదారుడు ఆంధ్ర యూనియన్ బ్యాంకులో దాదాపు రూ.50వేలకు పైగా తన ఖాతలో జమ చేసుకున్నాడు. అత్యావసర పరిస్థితులో డబ్బు అవసరం రావడంతో తన ఖాతాలో ఉన్న డబ్బును డ్రా చేసేందుకు వెళ్లితే రూ.49,999 డ్రా చేయడం జరిగిందని బ్యాంకు అధికారులు చెప్పడంతో ఖాతదారుడునికి ఏమి చేయాలనో అర్థం కాలేదు. వెంటనే విషయం తెలుసుకున్న ఖాతాదారుడు మహెబు బ్‌బాషా స్థానిక మీడియాను ఆశ్రయించారు. బాధితుడు తెలిపిన వివరాలు ఆంధ్ర యూనియన్ బ్యాంకు అకౌంట్ నెంబరు 002610100294941 నుంచి నాకు తెలియకుండానే డబ్బులు ఎలా మాయమై య్యాయని బ్యాంకు అధికారులను ప్రశి ్నంచారు. నాకు జరిగిన అన్యాయంను వెంటనే బ్యాంకు అధికా రులకు తెలియజేయగా పోలసు స్టేషన్‌లో కేసు పెట్టండి అని సలహా మాత్రమే ఇవ్వండని చెప్పారు. అధికారులు నాపై దయ ఉంచి నా సొమ్మును కాజేసిన దుండగులను వెంటనే అరెస్టు చేసి నా డబ్బులు నాకు వచ్చే విదంగాచర్యలు తీసుకోని న్యాయం చేయాలని మీడియా ముందు తన ఆవేదన వ్యక్తం చేశారు.